# సాహిత్య తరంగిణి
## (తెలుగు పరిశోధన పత్రిక)
Impact Factor:3.63(SJIF)  ISSN: 3048-5908
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp. 5-11


# ‘సొరాజ్జెం’ నవల- విశ్లేషణ


**జి. వాసుదేవ్**
పరిశోధక విద్యార్థి
హైదరాబాద్ విశ్వ విద్యాలయం



**ఉపోద్ఘాతం :**అకినేని కుటుంబరావు గారు సొరాజ్జెం అనే ఈ నవలను కృష్ణజిల్లా లోని చౌటపల్లి గ్రామంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందించారు. ఈ నవల చౌటపల్లిలో గల మాలపల్లి లోని దళిత వర్గానికి చెందిన ఎంకడి కుటుంబం చుట్టూ తిరుగుతుంది. ఎంకడి భార్య పద్దాలు,కొడుకు తిరుపతి. ఎంకడికి,పద్దాలుకి స్వాతంత్రం రోజు పుట్టి ఆవూరి పెద్ద బ్రహ్మం గారి చేత స్వరాజ్యం అని నామకరణం చేయించుకొని అందరి చేత సొరాజ్జెం గా పిలువపడ్డ ఎంకడి కూతురు సొరాజ్జెం ఈ నవలకు నాయిక. ఈ నవల లో మరొక యదార్థ సంఘటన జోజిగాడి హత్య. జోజి నల్ల చంటబ్బాయి అనే భూస్వామి దగ్గర పాల్లేరుగా పని చేస్తుంటాడు. దొంగతనం కేసులో దొరలు జోజిని సజీవదహనం చేసి పొల్లం గట్టున కొట్లాటలో జోజిని చంపారని మాలపల్లె లోని నలగురు యువకులను జైల్లో వేయిస్తారు.



**కీలకపదాలు:** యదార్థ సంఘటన, కూతురు సొరాజ్జెం, నాయిక, సజీవదహనం, దళిత


**సొరాజ్జెం నవల- విశ్లేషణ:**

సొరాజ్జెం నవల కాలం 1947 ఆగష్టుతో ప్రారంభమవుతుంది. వందేమాతరం పాటలతో,మూడు రంగుల జెండాలతో వూరంతా కోలాహలంగా వుంటుంది. ఆ వూరి పెద్ద బ్రహ్మం స్వాతంత్రం గురించి ఉపన్యాసం ఇస్తాడు. సభ ముగిసిన తరువాత ఏబ్రెంకడు తన భార్య పద్దాలు తో స్వతంత్రం ,స్వతంత్రం అంటాడెంటి బ్రహ్మం గారు మొన్నా మధ్య ఒక రోజు మోటూరు కాడ రైలు పట్టాలు పీకేశాం. అప్పుడు కూడా ఇలాగే వందేమాతరం అని కేకలేశాం తెల్లోడి రాజ్యం పోవాలన్నాం అయితే అంత మాత్రానికే తెల్లోడి రాజ్యం పోయిందా? వాడు పెద్ద తెలివైనవాడు అంటారు కదా అంత తెలివైన బుర్ర పరారైందా తెల్లోడు మొత్తానికి ఏబ్రోడి లాగున్నాడే అంటాడు. మరి బ్రహ్మం గారు మనమందరం అన్నదమ్ములం అన్నారు కదా నిజంగానే అందరూ అలా అయిపోతారంటావా అంటుంది పద్దాలు. అప్పుడు ఏబ్రెంకడు ఓసి పిచ్చిదాన మన మందరం ఒక్కటే అనగానే కమ్మ దొరలు మాల లవుతార మాల వేదవలు కమ్మ దొరలవుతారా అంటాడు ఎంకడు. సరేలే సంబరం మనకేమన్నా పొలం ఇస్తారేమో అనుకున్న ఇంక ... అంటుంది పద్దాలు. ఒక రోజు ఎంకడు కట్టెల కోసం మూల్లంక వెళ్ళి వూరు చేరే సమయానికి చీకటి కమ్ముకొస్తుంది అమరయ్య ఎదురై

ఎక్కడిది రా కంపా ..అంటాడు

మూల్లంకలోదండే

Impact Factor:3.63(SJIF) ISSN: 3048-5908
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp. 5-11

ఊ ....తాటి కాయలేవ్వరి చెట్టుయ్ రా ?

తమరివి గాదుండే

ఎవరయ్ రా లంజా కొడకా నాయైతే ఎముకల్లో సున్నం లేకుండా కుమల పొడవనూ అంటూ తన కుల అహంకారాన్ని ప్రదర్శిస్తాడు. ఒక్క రోజు తెల్లగా మాలపల్లి కి వెన్నెలోచింది అది కూడా ఆకాశం మీదుగా వచ్చింది కాబట్టి గాని లేకపోతే దొరలు మాలపల్లి కి వెన్నెల్ని రానిచ్చే వారు కాదేమో.

ఓ రోజు సొరాజ్జెం అయ్యా చనిపోయిన వారెక్కరుంటారే అని ఎంకడి ని అడుగుతుంది. ఎంకడు స్వర్గానికో నరకానికో పోతారంటాడు. కాల్చేతారన్నావుగా ఎట్టా పోతారు? అంటుంది కాల్చేసిన పోతారు అంటే ఈ శరీరం తో కాదు లోన జ్యోతి వుంటుంది అది పోతది అంటాడు ఎంకడు. పద్దాలు అందుకొని అయితే సోమయ్యా గారు ఎక్కడికెళ్తాడెంటి అంటుంది ఎక్కిరింతగా. స్వర్గానికే అంటాడుఎంకడు. ఆ ఎల్లకేం ఈ పాటికి నరకంలో కుమల బోడుతుంటారు అంది పద్దాలు కసిగా. కాదు స్వర్గానికే పోతాడామారాజు ఎన్ని పూజలు చేయించాడు. అవన్ని వృధాగా పోతాయా నీకేం తెలుస్తుంది నీ మొక్కం అంటాడు. ఆ నీకే తెలుస్తుందిలే ముగ్గురు పెళ్ళాలని మందుపెట్టి చంపాడంటారు తెలుసా అంటుంది పద్దాలు ఆయన పెళ్ళాలను ఆయనెమన్నా చేసుకుంటాడు దానికి,దీనికి ఎంసంబంధంలేదు అంటాడు ఎంకడు. ఎందుకనంటా? అంటుంది పద్దాలు వెటకారంగా. బ్రహ్మనుడి పుట్టుక మరి అంటాడు ఎంక్కడు. దేవుడు అందరికీ సమానమే అంటారుగా మరి అంటుంది పద్దాలు ఎంకడు అందరికీ సమానమెంటి ఎంత్రైనా బ్రహ్మనుల దారి వేరు అంటాడు ఎంకడు.

ఈ నవల లో మరొక యదార్ధ సంఘటన జోజిగాడి హత్య. జోజీ నల్ల చంటబ్బాయి అనే భూస్వామి దగ్గర పాల్లేరుగా పని చేస్తుంటాడు. దొంగతనం కేసులో దొరలు జోజీని సజీవదహనం చేసి పొల్లం గట్టున కొట్లాటలో జోజీని చంపారని మాలపల్లె లోని నలగురు యువకులను జైల్లో వేయిస్తారు. ఎంకడి కొడుకు తిరుపతి ఇప్పుడిప్పుడే లోకాన్ని తేరిపార చూస్తున్నాడు. తన తండ్రి పాలేరే,తన తాతలు పాలేర్లే, తను పాలేరే రేపు పెళ్ళిచేసుకుంటే తన పిల్లలు పాలేర్లే. తిరుపతి ఒక సారి ఆటలాడుకుంటూ బంతి కోసం బడి కిటికీ దగ్గరికి వెళ్తే మాల ముండా కొడుకుల్లారా పొండవతలికి అని తిట్టారని తిరుపతి మళ్ళీ ఆ ఛాయలకి పోలేదు.

మాల సహదేవుణ్ణి వాళ్ళదొర ఎర్రసత్యం కొట్టడాన్ని మాలపల్లి యువకులు సహించలేకపోతారు. ఎందుకు కొట్టాడు క్షమాపణ చెప్పాలని అడగటానికి వెళ్లినందుకు ఏంట్రా లంజ కొడుకుల్లారా ? నా ఇంటి మీద కింతమంది వచ్చి పడ్డారు ఎందుకురా నేనేమైన మీ పెళ్ళాల పక్కన పడుకున్నానా ....అంటూ అహంకారంతో వూగిపోతాడు. ఒరేయ్ తిరుపతిగా నువ్వు వెర్రెంక్కడి కొడుకువి కదరా నీకు వెర్రిఎక్కింది రా వెర్రి లంజోడకా నీకు వెర్రి ఎక్కింది చాలక మాల లంజా కొడుకులందరిని వెర్రి ఎక్కించి అర్ధరాత్రి నామీదకు యుద్దానికి వచ్చావా రా ..అంటాడు. అతని సహజమైన కులమదం,అధికార మదం,ధనమదం అన్ని అతన్ని అలా పలికించాయి. పెద్దోల బెదిరింపులు, చిన్నవారి ఎదిరింపులు ఎక్కడి కక్కడ సాగాయి. సహదేవుని విషయం జరిగినప్పటి నుండి మాలపల్లే అన్న మాలలన్నాదొరలకి వొళ్ళు మండి పోతుంది.

తిరుపతి పని బడితే వూరికి సగం పీడ వీరగడవుతుంది అని ఆ వూరిని వుద్ధరించే ఆసాములు గట్టిగా విశ్వసించారు. అనుకున్నట్టు గానే తిరుపతిని పాలేరు పనిలోనుంచి తిసివేశాడు వాళ్ళ దొర. తిరుపతి పని లేక రోజు కూలీ పనులకు వెళ్ళే వాడు. నిత్యవసర ధరలు పెరగటం వలన కూలీరేట్లు పెంచాలని భావించారు అందరూ అనుకున్నట్టు గానే ఆ ఊరి కూలీలు ఆ ఊరి దొరలను కూలీ పెంచమని

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Impact Factor:3.63(SJIF) ISSN: 3048-5908
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp. 5-11

అడుగుతారు కూలీ పెంచక పోగా దొరలుపక్క వూరి నుంచి కూలీ లను పిలుచుకోస్తారు. తిరుపతి పక్కవూరి కూలీలకు విషయం చెప్పి కూలీ పెంచాలని చెప్పి వారి మద్ధతు కూడగడతాడు. దొరలకు తిరుపతి ఒక పెద్ద సమస్యగా తయారైతాడు. దొరలు ఎలాగైనా తిరుపతిని చంపాలని భావించి పొరుగురిలో కూలీల మద్ధతు కోసం వెళ్ళి వస్తున్న తిరుపతి,వేంకటేశులను చంపటానికి పక్కురి నుండి గుండాలను తీసుకు వస్తారు దొరలు. పక్కురి కూలీల మద్ధతు కూడ కట్టుకొని వస్తున్న తిరుపతి,వెంకటేశులు ఆ రోజు రాత్రి వర్షంలో చంపేయ బడతారు. సొరాజ్జెం తండ్రి మరణాన్ని మర్చిపోక ముందే తన అన్న మరణంతో శారీరకంగాను,మానసికంగాను కుంగిపోతుంది. తల్లి మంచానపడటంతో చేసేది లేక బతుకు భారాన్ని మోస్తుంది. కూలీలకు వెళ్తూ,పిడకలు ఏరుతు జీవనాన్ని కోనసాగించే సమయంలో అనేక సంఘటనలను చూస్తుంది. దొరలు వాళ్ళ డబ్బు,పలుకుబడి,కులం వలన దళిత మహిళలను శారీరకంగా లోబరుచుకునేవారు.

**ముగింపు:**

దళిత మహిళల పేదరికం, తక్కువకులం, కారణంగా అనేక అవమానాలను ఎదుర్కొన్నారు. సొరాజ్జెం పొలంలోని గడ్డి వామ్ముల లోనూ,కళ్ళాలలోనూ అనేక దమయంతులను,అహల్యలను చూస్తుంది. తరువాత జీవిత పరిస్థితులు అనుకూలించక బతుకుతెరువు కోసం వేరే వూరి బాట పడుతుంది. దీనితో ఈ నవల ముగుస్తుంది.

**ఆధార గ్రంథాలు**

1. తొలి అడుగులు, అక్కినేని కుటుంబరావు, ప్రజాశక్తిపబ్లిసింగ్ హౌస్, హైదరాబాద్, 2006
2. తెలుగు నవలా సాహిత్య వికాసం, పుల్లాబోట్ల వెంకటేశ్వర్లు, విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాద్, 2001.
3. సంతులిత (రాజ్యాంగ నైతికత – అక్కినేని కుటుంబరావు నవలలు), ఓల్గా, నవోదయపబ్లిషర్స్, విజయవాడ, 2002.
4. సాంఘిక నవల, కథన శిల్పం, సి. మృణాళిని, విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాద్, 1998.